రెండు కళాశాలలకు షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలోని రెండు ప్రైవేట్ కళాశాలలకు ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. కళాశాలలను మరోచోటకు అనుమతులు లేకుండా మార్పు చేయడంపై ఈ నోటీసులు జారీ చేసినట్లు డిఐఇఒ ఐ.శారద తెలిపారు. అనుమతులు లేకుండా రౌతులపూడిలో ఉండే కళాశాలను జగ్గంపేటకు షిఫ్ట్ చేసి నిర్వహిస్తున్నారే పిర్యాదుపై గత 27న పరిశీలించి నోటీసులు పంపించినట్లు తెలిపారు. ఐతే బ్యాంక్ పైన మార్పు చేసిన కళాశాల పేరుతోనే మరో కళాశాలను అక్కడ ఏర్పాటు చేసినా ఆ కాలేజ్‌కు అధికారులు నోటీసులు ఇవ్వకపోవడం గమనార్హం.

ధాన్యం బకాయిలపై వాడి వేడి చర్చ

జడ్‌పి సమావేశంలో వైసిపి సభ్యుల వాకౌట్

ప్రజాశక్తి-కాకినాడ

రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి సొమ్ములు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ప్రజాప్రతినిధులు బుధవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రజా ప్రతినిధులు సమావేశం నుంచి కొద్దిసేపు వాకౌట్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థల ఆధునికీరణకు, డ్రెయినేజీ బోర్డు పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుతాన్ని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం కాకినాడలోని జెడ్‌పి సమావేశ మందిరంలో జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, నాలుగు జిల్లాల నుండి జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో తొలుత రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపారు. అనంతరం తొలి అజెండాగా వ్యవసాయ శాఖ సమీక్ష చేపట్టగా రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండున్నర నెలలుగా చెల్లింపులు పెండింగ్ ఉన్నాయని, రైతులు ఖరీఫ్ సాగుకు పెట్టుబడి లేక అల్లాడుతున్నారని ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ వైసిపి ప్రజాప్రతినిధులు అందరూ కొద్ది సేపు సభ నుండి వాక్ అవుట్ చేశారు. వారు తిరిగి వచ్చిన అనంతరం మూడూ జిల్లాల సివిల్ సప్లయిస్ అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి కాకినాడ జిల్లాలో రూ.80 కోట్లు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ.189 కోట్లు, తూర్పు గోదావరి రూ.130 కోట్ల చెల్లింపుల పెండింగ్ వివరాలను సత్వర చెల్లింపునకు చేపట్టిన చర్యలను సభ్యులకు వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

పిడిఎస్ బియ్యాన్ని చేరువలో ప్రయివేట్ గొడౌన్‌లో నిల్వచేయడం వల్ల ప్రజాధనం వథా అవుతోందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సభ దష్టికి తెచ్చారు. గోదావరి మూడు డెల్టాల పరిధిలో 10.13 లక్షల ఎకరాలకు జూన్-1 నుండి నీరు విడుదల చేశామనిఇరిగేషన్ అధికారులు తెలిపారు. మెట్టలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రోజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్టల కింద ఆయకట్టుకు ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీశారు. వీటిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి వివరణ ఇస్తూ జూన్-1 నాటికి పురుషోత్తపట్నం వద్ద కనీస నీటి మట్టం స్థాయి 14 అడుగులకు దిగువకు ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్ట ప్రాంతానికి నీటి విడుదల సాధ్య పడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు ఉన్నందున పుష్కర ద్వారా రేపటి నుండి నీటి సరఫరా చేస్తామనిమిగిలిన మెట్ట ప్రోజెక్టుల నుండి జూలై 15 నుండి నీరు విడుదల చేస్తారన్నారు. కూనవరం డ్రైన్‌లో చల్లపల్లి-చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకు రావడం వల్ల వందలాది ఎకరాల్లో సేద్యం దెబ్బతింటోందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆ జిల్లా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఒకే ఆధార్ నంబరుతో మూడు కరెంటు మీటర్లు ఉండటం వల్ల కొంత మందికి తల్లికి వందనం మంజూరు కావటం లేదని, పంచాయితీలకు 2023 నుండి స్టాంపు డ్యూటీ జమకాక జనరల్ ఫండ్ ఉండటం లేదని, రైతులకు ధాన్యం సొమ్ము సత్వరం చెల్లించాలని, గ్రామాల్లో పారిశుద్య పరిరక్షణతో సీజనల్ వ్యాధులను నివారించాలని, మండలాల్లో చేసిన వివిద పనులుకు చెల్లింపులు జరపాలని జెడ్‌పిటిసి సభ్యులు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు 2 వారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంత జడ్పీటీసిలు తెలియజేసిన సమస్యలపై అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని ఎంఎల్‌సి అనంత ఉదయబాస్కర్ కోరారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమౌతోందని అనపర్తి ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంఎల్‌షి సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలువురు ప్రస్తావించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జెడ్‌పి ఇఇఒ వివివిఎస్ లక్ష్మణరావు, అధికారులు పాల్గొన్నారు.

నిఘా వ్యవస్థ పటిష్టం : హోమ్ మంత్రి అనిత

ప్రజాశక్తి-తుని

రాష్ట్రంలో నిఘా వ్యవస్థను పట్టిష్టం చేయడానికి లక్ష సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. బుధవారం తుని పట్టణంలో సబ్ జైలు ఆవరణంలో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంకు, సబ్ జైల్‌ను ప్రభుత్వ విప్, తుని ఎంఎల్‌ఎ యనమల దివ్యతో కలిసి మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి అనిత మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో, గ్రామాల్లోనూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. కెమెరాల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే 60 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధునాతన టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నామని, పోలీసు శాఖకు ఎఐ టెక్నాలజీని అడాప్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, మాదక ద్రవ్యాల వాడకాన్ని పసిగట్టేందుకు డ్రోన్లతో పర్యవేక్షణ చేస్తున్నామని, తప్పు చెయ్యాలని ఆలోచన నేరస్తులకు రాకుండా ఉండే విధంగా, తప్పు చేస్తే దొరికిపోతామనే భయం కలిగేలా రాష్ట్ర వ్యాప్తంగా సర్వెలెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. జైళ్లలో భద్రత పెంచుతున్నామని, ఖైదీల్లో పరివర్తన తీసుకువచ్చేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. జైల్లో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు పెట్రోల్ బంకుల్లో, మాల్స్‌లో, టిఫిన్ సెంటర్లు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డిజిపి అంజన్ కుమార్, డిఐసి రవికిరణ్, జిల్లా ఎస్‌పి బిందు మాధవ్, ఎఎస్‌పి ఎఆర్.శ్రీనివాసరావు, డిఎస్‌పి శ్రీహరిరాజు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు, సబ్ జైలును ప్రారంభిస్తున్న మంత్రి అనిత

ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం అనంతరావు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉపాధ్యాయునిగా ఉపాధ్యాయ, విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతూనే సామాజిక ఉద్యమాల్లోనూ భాగస్వామిగా అనంతరావు ఉద్యమ స్ఫూర్తిని నింపారని ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి అన్నారు. 30 ఏళ్ల ఉపాధ్యాయునిగా పని చేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన బి.అనంతరావు సన్మాన సభ స్థానిక మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ భవనంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు కెనడీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో గోపిమూర్తి మాట్లాడుతూ అనంతరావు ఉపాధ్యాయ ఉద్యమస్ఫూర్తితో ఇతర ప్రజాసంఘాల పోరాటాలకు దన్నుగా నిలిచారన్నారు. జన విజ్ఞాన వేదికలో ముఖ్య కార్యకర్తగా సామాజిక చైతన్యం కోసం, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం పెంపొందించేందుకు ఆయన ఎంతో కషి చేశారన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చెలికాని స్టాలిన్ మాట్లాడుతూ అనంతరావు తన వృత్తికి మాత్రమే అంకితం కాకుండా ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా అనంతరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, జెవివి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెఎంఎంఆర్.ప్రసాద్, రవివర్మ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరిబాబు, నగేష్, మండల కార్యదర్శి శివశంకర్, పట్టణ నాయకులు శివ, వివిఆర్.సీతారామారావు, పెన్షనర్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సత్తిరాజు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంఎస్‌సి.మూర్తి, సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు, దాడి బేబీ పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న ఎంఎల్‌సి గోపి మూర్తి

పలువురికి నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

పేరవరం గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రాజమండ్రి బుద్ధుడు హాస్పిటల్ డాక్టర్ సజ్జా శ్వేత, సిబ్బంది 120 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వీరిలో 20 మందిని ఐఒఎల్ ఆపరేషన్ నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి చైర్మన్ మైరాల నాగేశ్వరరావు, గ్రామ ఉప సర్పంచ్ కర్రి బాబ్జి, బేరి అరవింద కుమార్, అవసరాల సూర్యప్రకాశరావు, బర్ల కృష్ణార్జునులు, మెలుగు రవికుమార్ ఉన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ

గ్రామాల్లో డిఎల్‌డిఒ పరిశీలన

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాండ్రేగుల, రామవరం గ్రామాలలో డిఎల్‌డిఒ బాలమణి బుధవారం పరిశీలించారు. కాండ్రేగుల గ్రామంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. చెత్తను రోడ్డు మీద వేయకూడదని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ వహించాలని పంచాయితీ కార్యదర్శి పి.నూకరాజు ను ఆదేశించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఎపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ 9న నిర్వహించే సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపిఎంఎస్‌ఆర్‌యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 11 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9న జరుగుతుందని ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ ఉద్యోగులందరూ పాల్గొంటారని తెలియజేశారు. కార్మికులకు, ఉద్యోగులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,910 ఇవ్వాలని, మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టిని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలో సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కు ప్రవేశం లేదని నిలుపుదల చేయడం చాలా దారుణమని, తక్షణమే ఆ నిబంధనను ఎత్తివేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనరిక్ మెడిసిన్స్ వాడాలని డాక్టర్లు కూడా ఆ మెడిసినే రాయాలని ఆదేశాలకు ఇస్తున్నారని జనరిక్ వల్ల తక్కువ ధరకు వస్తుందని చెప్తూ క్వాలిటీ చెకింగ్‌లు కూడా సక్రమంగా చేయట్లేదన్నారు. సేల్స్ పెంచాలనే పేరుతో సేల్స్ రిప్రజెంటేటివ్స్‌పై యాజమాన్యాలు ఒత్తిడి తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు అప్పలస్వామి, అప్పారావు, చరణ్, షంషుద్దీన్, వెంకటేష్, అయ్యప్ప, శ్రీరామ్, వెంకట్రావు, దుర్గాప్రసాద్, రామ్మోహన్, నరేష్, దీక్షితులు పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

గవర్నర్ పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 4న కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవానికి వస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కమిషనర్ భావన, జెసి రాహుల్ మీనా, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో సంబంధిత అధికారులు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ వారికి దిశా నిర్దేశం చేశారు. ఆయా శాఖల అధికారులకు నిర్దేశించిన విధులను సక్రమంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశించారు. గవర్నర్ కాకినాడ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జెఎన్‌టియుకె అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బుధవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సంఘ అధ్యక్షుడు తాడిశెట్టి గంగాధర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశంలో సంఘ గౌరవాధ్యక్షుడు చింతల సత్యనారాయణ మాట్లాడారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక శాతం మందికి భవన నిర్మాణరంగం ఉపాధి కల్పిస్తోందన్నారు. భవన నిర్మాణంలో అనేక విభాగాల కార్మికులు లక్షలాదిగా ఉపాధి పొందుతున్నారన్నారు. ఈ కార్మికుల సంక్షేమం కోసం గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశాయన్నారు. ఈ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు, కార్మికుల పిల్లలకు, కుటుంబ సభ్యులకు అనేక సదుపాయాలు, పథకాలు అమలు చేశారన్నారు. అనంతర కాలంలో ప్రభుత్వాలు ఈ సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించటంతో సంక్షేమ బోర్డు నిర్వీర్యంగా తయారయ్యిందన్నారు. కార్మికులకు అమలు చేయవలసిన అనేక క్లైములు పెండింగ్లో ఉన్నాయన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకుని ఈ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులకు, కార్మికుల కుటుంబాలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బుడతా సుధాకర్, జోకా సూర్యనారాయణ, కాకి దుర్గ, షేక్ భాషా, రొంగల రమేష్, కట్టా నాగేంద్ర, లావేటి వెంకటరమణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

57వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మె బుధవారం 57 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర నాగేశ్వరరావు, బాసిన భద్రరావు, ఆకుల రామకృష్ణ, అయ్యప్ప స్వామి, వాకాడ భాస్కర్, కె.వెంకటరమణ, మలిపెద్ది వీరభద్రరావు, సుంకర సత్తిరాజు, పచ్చిపాల శ్రీను, డి.సత్తిరాజు, అరుణ్ కుమార్, పాపారావు, బొమ్మన రవికుమార్, జి.సతీష్, నాలం శివకుమార్, పూల ప్రశాంత్, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

4న అల్లూరి జయంతి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 4న అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహిస్తున్నట్టు పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షుడు బుద్దా శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో భాగంగా బుధవారం పట్టణ పరిధిలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీ నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 4న మధ్యాహ్నం 2 గంటలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం సాయంత్రం యాసలపు సూర్యారావు భవనంలో జరిగే సీతారామరాజు జయంతి సభలో విజేతలందరికీ బహుమతులు అందజేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన వ్యాసరచన పోటీలను పిసిసి సభ్యులు అనూష, అంజలి, జశ్విత, నమ్రత, ఐశ్వర్య, సాయి, హర్ష, బాషా పర్యవేక్షించారు.

నేడు మరిడమ్మకు కుంభం ఉత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలలో భాగంగా ఈ నెల 3 వ తేదీ రాత్రి అమ్మవారికి కుంభం ఉత్సవం జరుగుతుందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ ఉత్సవంలో భాగంగా 4న ఆలయ ద్వారాలులు మూసివేస్తారన్నారు. ఆరోజు అమ్మవారి దర్శనం ఉండదన్నారు. తిరిగి 5వ తేదీ ఉదయం సంప్రోక్షణ అనంతరం ద్వారాలు తెరిచి అమ్మవారి దర్శన కార్యక్రమాలు ప్రారంభిస్తారన్నారు. దీనిని జాతరకు వచ్చే యాత్రికులు గమనించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'



పలుచోట్ల 'సుపరిపాలనకు తొలి అడుగు'

జిల్లావ్యాప్తంగా పలుచోట్ల బుధవారం కూటమి ప్రజాప్రతినిధుల ఆధ్వర్యాన 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.

ప్రజాశకి-యంత్రాంగం

కాకినాడ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సమర్థవంతంగా నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 6, 24వ డివిజన్లలో ఆయన పర్యటించారు. గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, తాజుద్దీన్, పలివెల రవి అనంత కుమార్, పోలిపల్లి జగన్, పాలిక నాని, బుంగా నాగరాజు, మూర్తి, పెదపూడి కుమార్, చిట్నీడి దారా ప్రసాద్ పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ టిడిపి రూరల్ నియోజకవర్గ అబ్జర్వర్ కుడిపూడి సత్తిబాబు, రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇంద్రపాలెంలో ఇంటింటికీ వెళ్ళి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, మట్ట ప్రకాష్ గౌడ్, రాందేవు సీతయ్య దొర, దేవు వెంకన్న, పెంకే శ్రీనివాస్ బాబా, కాకర్లపల్లి చలపతిరావు, ఏటుకూరి నాగమణి, నురుకుర్తి వెంకటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

తాళ్లరేవు గాడిమొగలో ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సంగాడి కామేశ్వరరావు, సంగాడి అన్నవరం, మల్లాడి సీతారామరాజు, పెసింగి నాగబాబు, కామాడి మాతరాజు, సుంకరపాలెం సర్పంచ్ టి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాజులూరు టిడిపి మండల అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి పలు గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు. డిసిలు దాట్ల విజయ గోపాలరాజు, పేపకాయల నారాయణరావు, వనుం వీరబ్రహ్మం, దంతులూరి వంశీ పాల్గొన్నారు.

గొల్లప్రోలు మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ పట్టణంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు, సీరం మాణిక్యం, దువ్వ తాతాజీ, బస సత్యనారాయణ కౌన్సిలర్ గుల్ల సుబ్బారావు పాల్గొన్నారు

కాకినాడలో ప్రచారం చేస్తున్న ఎంఎల్‌ఎ కొండబాబు

కోటనందూరు కెఒ.అగ్రహారంలో ఎంఎల్‌ఎ యనమల దివ్య పాల్గొని మాట్లాడారు. పోతల సూరిబాబు, చింతంనీడి అబ్బాయి, యనమల రాజేష్, సుర్ల లోవరాజు, గాడి రాజబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ అంకంరెడ్డి రమేష్, పెంటకోట భాస్కర సత్యనారాయణ పాల్గొన్నారు.

జగ్గంపేట మండలంలోని సీతానగరంలో ఎంఎలఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని మాట్లాడారు. కొత్త వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, ముత్యాల సత్యనారాయణ, కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజీ, తాతిన నాగేశ్వరరావు, గూడపాటి పెద్ద, పిండి రెడ్డమ్మ, ఈర్పిన శ్రీను పాల్గొన్నారు.


జగ్గంపేటలో ప్రచారం చేస్తున్న ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ

కోటనందూరులో ప్రచారం చేస్తున్న ఎంఎల్‌ఎ యనమల దివ్య

తాళ్లరేవులో ప్రచారం చేస్తున్న ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నాలుగేళ్ల జైలు

ప్రజాశక్తి - పిఠాపురం

బంగారు నగల చోరీకి పాల్పడిన వ్యక్తికి నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.విజయరామేశ్వరి బుధవారం తీర్పు ఇచ్చారు. పిఠాపురం సిఐ జి.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో కనకదుర్గ అమ్మవారి గుడిలో గత సంవత్సరం నగల చోరీ ఘటనపై కేసు దర్యాప్తు చేపట్టారు. కిర్లంపూడి మండలం భూపాలపట్నంకు చెందిన తబిరిశెట్టి శ్రీనును నిందితునిగా గుర్తించి అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష విధించినట్టు తెలిపారు.

డ్రెయిన్‌లో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - కాజులూరు

ప్రమాదవశాత్తూ టేకి డ్రెయిన్‌లో పడి ఒక యువకుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కోలంకకు చెందిన దాకమూరి నాగరాజు (22) హైదరాబాద్‌లో పని చేస్తున్నాడు. ఇటీవల గ్రామంలో అమ్మవారి జాతరకు వచ్చాడు. సోమవారం రాత్రి కోలంక నుండి ద్రాక్షారామం వెళుతుండగా ఉప్పుమిల్లి శివారు వద్ద బైకు డ్రెన్‌లోకి జాపోవడంతో గల్లంతయ్యాడు. తాళ్లరేవులో బుధవారం నాగరాజు మృతదేహం లభ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగరాజుకి వివాహం కాలేదు తల్లిదండ్రులు ఉన్నారు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్టు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

గుర్తుతెలియని వాహనం ఢీకొని చెప్పుల షాపు యజమాని మతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గూడపాటి నాగ సత్య చంద్రశేఖర్ (44) స్థానిక మెయిన్ రోడ్‌లో చెప్పులు షాపు నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వచ్చిన చంద్రశేఖర్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య దివ్య, 12 ఏళ్ల కుమారుడు, పదేళ్ల కుమార్తె ఉన్నారు. ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శతాబ్ది పార్కు వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈ నెల 4వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఇఇ ఎపిఇపిడిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల పాత పెద్దాపురం, దర్గా సెంటర్, కొత్తపేట, పాత బస్టాండ్, కుమ్మరి వీధి, మున్సిపల్ సెంటర్, మెయిన్ రోడ్డు, ఆసుపత్రి వీధి, నువ్వులగుంట వీధి, అంకయ్యపేట, సుబ్బయ్యపేట, తలుపులమ్మ కాలనీ, బంగారమ్మ గుడి వీధి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

గెస్ట్ లెక్చరర్స్ నియామకాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పలు సబ్జెక్టుల బోధనకు గెస్ట్ లెక్చరర్స్ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.అనంత లక్ష్మి తెలిపారు. పీజీలోకనీసం 55 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. నెట్, సెట్, స్లెట్, పిహెచ్‌డి అర్హతలు ఉండాలన్నారు. డిగ్రీ కళాశాలలో తత్సంబంధిత సబ్జెక్టుల బోధనానుభవం కలిగిన మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లు ఒక సెట్ జిరాక్స్ కాపీలతో నేరుగా ఈ నెల 4న కళాశాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. ఆర్ట్స్, కామర్స్, సంస్కృత సబ్జెక్టులకు ఉదయం 10 గంటలకు, సైన్స్ సబ్జెక్టులకు మధ్యాహ్నం 2 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు.

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ అన్నదానంలో పాల్గొన్న గర్భిణులు

స్థానిక ప్రభుత్వాసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన గర్భిణులకు మన పెద్దాపురం ఫేస్‌బుక్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. కొలాటి రాణి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మన పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ 150 మంది గర్భిణులకు 15 రకాల పౌష్టికాహార వంటకాలతో భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మన ఫ్యామిలీ సభ్యులు సత్యనారాయణ, కొలాటి రాణి కుటుంబ సభ్యులు నాగమణి, (గ్రూప) సత్యం వడ్డి సత్యనారాయణ, హైదర్ అలీ, జయశ్రీ, సత్యం ప్రశాంత్, నవీన్ నాని, లక్ష్మి, నాగలక్ష్మి, జి.ఉమా శేఖర్, సత్య రాజీ, సందీప్, ఆనంద్, పిల్లి తదితరులు పాల్గొన్నారు.

దాతల ప్రోత్సాహాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ మాజీ సుబ్బారావు అన్నారు. మండలంలోని పిల్లంక ఎంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో నాగమ్మ జ్ఞాపకార్థం మోడల్ స్కూల్‌లో ఆమె కుమారుడు రాంబాబు బుధవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి రాంబాబు దాతృత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మంగాయమ్మ, సర్పంచ్ శేఖర్, విద్యా కమిటీ ఛైర్మన్ పువ్వల రేఖ, కవలి శ్రీను, గుత్తుల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఎల్ఎ అశోక్

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. గిరియంపేట, దరియాలతిప్ప, ఫరంపేట, ఎంజిజి బాయ్స్ హైస్కూల్, రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ తదితర పాఠశాలలో పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్ పాల్గొన్నారు.

చైల్డ్ హెల్ప్ లైన్ కొత్త లోగోను ప్రదర్శిస్తున్న చైల్డ్ లైన్ సిబ్బంది, అధ్యాపకులు

బాల్య వివాహాల అనర్థాలపై సదస్సు

ప్రజాశక్తి - యానాం

బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు అలాగే చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ అవసరం గురించి స్థానిక రాజీవ్ గాంధీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. స్త్రీ శిశు అభివృద్ధి శాఖ అధికారి సూరంపూడి రాజేంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో చైల్డ్ హెల్ప్‌లైన్ కో-ఆర్డినేటర్ ఎస్.రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రీజెన్సీ టాపర్స్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - యానాం

రీజెన్సీ సంస్థల అధినేత డాక్టర్ జివిఎన్.నాయుడు బుధవారం స్థానిక మెట్టకూరులోని రీజెన్సీ పబ్లిక్ స్కూల్, కాలేజీని బుధవారం సందర్శించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన సత్కరించారు. అనంతరం హెచ్‌ఎం టివిఎస్ఎస్ వి ప్రసాద్ రావు, ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్, అధ్యాపకులను ఆయన అభినందించారు.

పుస్తకాన్ని ఆవిష్కరించిన జివిఎన్ నాయుడు, దాట్ల దేవదానం, విష్ణువర్ధన్ రావు

తూమాటి దొణప్పకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

తెలుగు విశ్వవిద్యాలయం తొలి విసి తూమాటి దొణప్ప శతజయంతి సందర్భంగా 'విశిష్ట శతజయంతి సభ ప్రముఖకవి దాట్ల దేవదానం రాజు అధ్యక్షతన యానాం రీజెన్సీ అతిథి గృహంలో బుధవారం నిర్వహించారు. దేవదానం మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయం తొలి విసిగా తూమాటి దొణప్ప విశ్వవిద్యాలయ పురోగతికి బాటలు వేశారన్నారు. డాక్టర్ ఎస్.సుధాకర్ నాయుడు రచించిన విశిష్ట తెలుగు దిగ్దర్శనం అనే పుస్తకాన్ని రీజెన్సీ సంస్థల అధినేత డాక్టర్ జివిఎన్.నాయుడు సభలో ఆవిష్కరించారు. యానాం చాంబర్స్ గౌరవ కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు, పరిసర ప్రాంత పరిశ్రమ ఉద్యోగులు పాల్గొన్నారు.

బిల్లుల నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా పరిషత్ గ్రాంట్లతో చేసిన పనుల బిల్లులు తక్షణమే చెల్లించాలని పలువురు కాంట్రాక్టర్లు డిమాండ్ చేశారు. బుధవారం నిర్మాణంలో ఉన్న పనుల బిల్లులు సత్వరమే చెల్లించాలని కోరుతూ జిల్లా పరిషత్ సమావేశంలో వైస్ చైర్మన్ కి అనుబంధంగా కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లుగా జిల్లా పరిషత్ నుండి వచ్చిన గ్రాంట్లతో అన్ని పనులూ పూర్తి చేసినా బిల్లులు విడుదల చేయడం లేదన్నారు. పెండింగ్ బిల్లులు సత్వరమే ఇప్పించాలని కోరారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన ఎ.సూరిబాబుకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప బుధవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సూరిబాబుకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సహాయాన్ని ఎంఎల్ఎ అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన తాటాకిల్లు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రెండో వార్డు పరిధిలోని కోటపేటలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒక తాటాకిల్లు కుప్పకూలింది. దీంతో ఆ ఇంట్లో నివాసముంటున్న రెండు కుటుంబాలు నిరాశ్రయం అయ్యాయి. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కోటపేటలో ఉన్న మల్లవరపు తాతీలు, మల్లవరపు జ్యోతి కుటుంబాలు నివసిస్తున్న ఇల్లు కుప్పకూలింది. ఆ ఇంటిని వార్డు కౌన్సిలర్ పాలిక కుసుమ చంటిబాబు సందర్శించి అధికారులకు సమాచారం అందజేశారు.

ప్రమాదకర యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి యాప్‌లకు అలవాటు పడి ప్రమాదంలో పడవద్దని ఎస్ఐ రాజు సూచించారు. సామర్లకోట యర్రగుడ్డ రాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం కె.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎవిఎస్.కుమారి, యు.నాగమణి, సిహెచ్.భద్రమ్మ పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:

జాతీయ సదస్సుకు మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ

ప్రజాశక్తి - సామర్లకోట

హర్యానా రాష్ట్రం గురుగ్రామ్‌లో నిర్వహించే నేషనల్ కాన్ఫరెన్స్‌కు సామర్లకోట మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణకు ఆహ్వానం లభించింది. స్థానిక సంస్థల బలోపేతానికి సంబంధించిన చట్టాలు, పథకాలు అమలు, ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వనుంది గానున ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని భారత పార్లమెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని రాష్ట్రం నుండి 25 మంది చైర్‌పర్సన్లు ఎంపిక చేశారు.

గాడిమొగ నిధులు కలెక్టర్‌కు అప్పగిస్తా

ప్రజాశక్తి- తాళ్లరేవు

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

గాడిమొగ పంచాయతీలో రూ.6 కోట్ల నిధులు ఉన్నా అభివృద్ధి సున్నాగా ఉందని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. గాడిమొగలో రిలయన్స్ సంస్థ నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఎంఎల్ఎ మాట్లాడారు. ప్రస్తుత పంచాయితీ పాలకవర్గంలోని వార్డు సభ్యులే అభివృద్ధిని అడ్డుకోవడం దారుణం అన్నారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే పంచాయతీ నిధులను జిల్లా కలెక్టర్‌కు అప్పగిస్తామని, ప్రత్యేకాధికారి ద్వారా పంచాయతీలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, మాతరాజు, వనమాడి నూకరాజు, పెసింగి ఈశ్వరరావు, పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, భాస్కరరాజు, నడింపల్లి వినోద్, ధూళిపూడి బాబి, ఉంగరాల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని రమణి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

రమణి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయురాలుగా మహంతి రమణి విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనివని ఎంఎఇఒ బి.వేణుగోపాల్ ప్రశంసించారు. రమణి ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించినప్పటి నుంచి ఆమె ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేశారని తెలిపారు. జి.పైడిరాజు, గణేశ్వరరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకంపై అలసత్వం వద్దు

ప్రజాశక్తి -కరప

భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

మధ్యాహ్న భోజన పథకంపై అలసత్వం వద్దని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణకిరణ్, ఇ.లక్ష్మి రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా ఆహార కమిషన్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ కరప మండలంలో పర్యటించారు. కూరాడ జెడ్‌పి హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకంపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. స్కూల్లో పాడైపోయిన గుడ్లను గుర్తించారు. నాణ్యతలేని ఆహారం విద్యార్థులకు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌ఎం, ఇన్‌ఛార్జికు నోటీసులు, టీచర్, సూపర్‌వైజర్‌కు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

గౌరవ వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత రెండేళ్లుగా ఎంపిటిసి సభ్యులకు ప్రభుత్వం చెల్లించవలసిన గౌరవ వేతనం చెల్లించడం లేదని, వెంటనే గౌరవ వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కె.గంగవరం మండలంలోని పలువురు ఎంపిటిసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిటిసి లకు గౌరవ వేతనం నెలకు రూ.3000 చెల్లించే వారని, గత రెండేళ్లుగా గౌరవ వేతనం నిలిచిపోయిందని ఎంపిడిఒ ఎన్. శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. కె.గంగవరం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపిపి పంపన నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలు చర్చించారు. దీనికి ఎంపిడిఒ సమాధానం ఇస్తూ బిల్లులు ఇక్కడి నుంచి పంపించామన్నారు. ఫైనాన్సు శాఖ నుంచి నిధులు విడుదల కావలసి ఉందన్నారు. దంగేరిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని లైన్మెన్ సమస్య పరిష్కరించాలని ఎంపిటిసి కొప్పిశెట్టి లక్ష్మణ్ సభలో విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యవసాయం పంటల పైన, విద్యాశాఖ పైన, రెవెన్యూ శాఖ అధికారులు సమీక్షలు నిర్వహించారు.

ధాన్యం సొమ్ములు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రబీ ధాన్యం సొమ్ములు రైతులకు చెల్లించాలని రైతులు తహశీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సిఎమ్ఆర్ ద్వారా కొనుగోలు చేసిన సొమ్ములు ఇంతవరకూ రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నార. దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుంది పెట్టుబడికి అప్పులు దొరక్క అవస్థలు పడుతున్నారన్నారు. రైతులకువెంటనే రబీసొమ్ములు జమ అయ్యేలా చూడాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని దీనిపై వెంటనే చర్యలు తీసుకుని వెంటనే ధాన్యం సొమ్ములు జమ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల సత్యన్నారాయణ, కొప్పిశెట్టి చంద్రరావు, ఎనారాయణమూర్తి నున్న సత్యన్నా రాయణ, సలాదిశేఖర్ , ఎవి.రమణమూర్తి, కాద వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మోహిత్‌కు సత్కారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామంలో బుధవారం శ్రీ సత్య సాయి సేవ సంస్థలు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం డాక్టర్స్ డే సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ మోహిత్ చేస్తున్నటువంటి సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం వర్ధన్ రావు, మాతంశెట్టి రామలింగేశ్వర రావు, మాతంశెట్టి శ్రీనివాస్, గోపాలకష్ణ, గోగుల నాగేశ్వరావు, ర్యాలి కేశవ స్వామి ఆలయ ఆస్థాన వేద పండితులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

జగన్నాయకులపాలెంలో 'పొలంబడి'

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని జగన్నాయకు లపాలెం గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి టివిఆర్. మణిదీప్ రైతులతో మాట్లాడుతూ రైతులంతా తప్పనిసరిగా పంట ఇన్సూరెన్స్ చేయించు కోవాలని ప్రతి ఎకరాకు రూ.70 చొప్పున ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. అదే విధంగా ఎరువులకు సంబంధించి రైతు సేవా కేంద్రాల్లోనూ పిఎసిఎస్ సొసైటీలను అందుబాటులో ఉంటాయన్నారు. తొలకరి పంటకు వాడవలసిన విత్తనాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జగన్ నాయకులు పాలెం రైతులు, వ్యవసాయ శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

My previous Name is PUVVADA KESAVA SATEESH, S/o. PUVVADA VEERABHADRA RAO, Peda Bhimpalli, Devipatnam Mandal, E.G.Dist.,
My Changed Name is **MUHAMMAD ABDUS SAMI,** S/o. PUVVADA VEERABHADRA RAO, Peda Bhimpalli, E.G.Dist., since today onwards. Iam being called as **"MUHAMMAD ABDUS SAMI".**

MUHAMMAD ABDUS SAMI
Cell: 94941 55313

పుట్టిన తేదీ ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను **కంతమని శేషారత్నం,** తండ్రి: రామారావు (లేట్). తల్లి: అప్పాయమ్మ (లేట్), ఇంటి నెంబరు. 2-456. తూర్పు చోడవరం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దంపతులకు. 18-06-1966వ సంవత్సరంలో నాల్గవ సంతానముగా జన్మించి ఉన్నాను. ఈ తేదీ నా యొక్క స్కూలు స్టడీ సర్టిఫికెట్ అనుసరించి ధ్రువీకరించబడినది. ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి ఏడు రోజుల లోపుగా కొవ్వూరు ఆర్డీవో, నల్లజర్ల తాసిల్దార్, తూర్పు చోడవరం గ్రామపంచాయతీకి గాని తెలియజేయగలరు.

కంతమణి వెంకటరత్నం చౌదరి
తండ్రి: కంటమణి రామారావు (లేట్)
డోర్ నెంబర్: 2- 456, తూర్పు చోడవరం.
నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్, పిన్ కోడ్: 534111.
ఫోన్ నెంబర్: 94410 35405

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
D.O.P. No. 77/2024

Between:
మేడా వెంకటేష్ -పిటీషనర్
మరియు
శ్రీమతి మేడా భూలక్ష్మి -రెస్పాండెంటు

To:
శ్రీమతి మేడా భూలక్ష్మి, భర్త: వెంకటేష్, తండ్రి: లేటు మానపాటి అన్నపూర్ణయ్య, నివాసం: బిసి కాలనీ, శ్రీకృష్ణపట్నం గ్రామం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు విడాకులు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగ నిలువరించు చున్నారు. కావున, మీరు **ది. 02-09-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దొండపాటి రంగారావు
స్థలం: కొవ్వూరు **డి.డి.వి.కృష్ణారావు**
తేది: 02-07-2025 అడ్వకేట్స్, కొవ్వూరు

గ్రామాల్లో సమస్యల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఎంపిడిఒ డి.శ్రీలలిత, డిప్యూటీ ఎంపిడిఒ బివివి.రమణ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ శ్రీరామ్‌లతో కలిసి మండల పరిధిలోని ఆనూరు, కొండపల్లి, వాలుతిమ్మాపురం, ఆర్‌బి.కొత్తూరు, ఆర్‌బి.పట్నం, చినబ్రహ్మదేవం గ్రామాల్లో పర్యటించారు. నెలల తరబడి తొలగించని చెత్త కుప్పలను గుర్తించారు. ఆరు గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చేతి పంపులను గుర్తించారు. ఈ 6 గ్రామాలకు ఇతర గ్రామాలతో ఉన్న లింకు రోడ్ల స్థితిని గుర్తించారు. అనంతరం వారు మాట్లాడుతూ చెత్త కుప్పల తొలగింపు, హ్యాండ్ బోర్లు మరమ్మత్తులకు సంబంధించి ఆయా గ్రామాల కార్యదర్శిలకు పలు సూచనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీల కార్యదర్శులు ఫణి కుమార్, బివి.రమణ, ఎ.రవితేజ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Hon'ble IVth Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 313/2025

Between:
State Bank of India, Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, Represented by its Manager ***...Plaintiff***
AND
Mohan Kumar Guthula ***...Defendant***

Defendant:
Mohan Kumar Guthula, S/o. Nageswara Rao, Business, D.No. 7-195, Turangi, Kakinada Rural Mandal, Kakinada, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టర్ పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 29-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S. 121/2017

Between :
Smt. Dhanekula Sailaja, W/o. Nagendra Babu, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District. ...Plaintiff
and
1) Satyadevara Basavayya, S/o. (Late) Sathiyya and 8 Others.
7) Sigatapu Varalakshmi, W/o. (Late) Lovaraju, D.No.2-246, Simhadri Nagar, Near Kakinada Public School, Valasapakala, Kakinada.
...7th Defendant

పై నెంబరు సూట్‌లో (లేటు) సిగటాపు లోవరాజు గారి భార్య అయిన మిమ్ములను వారసులుగ 7వ ప్రతివాదిగా చేర్చియున్నారు. మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 18-07-2025వ తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. సదరు దినమున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయ్యి ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.30-06-2025 సెల్: 9849170270

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
E.P. 36/2024 in O.S. 130/2012

Between :
Guthula Johnson, S/o. Veeraju, D.No.69-3-30, Kakinada.
...Decree Holder
and
Aripirala Venkata Ramana Sai Prasad & 4 Others
...Judgement Debtors

To,
JDr - 1 : Aripirala Venkata Ramana Sai Prasad, S/o. Subrahmanyam, D.No. 2-394, Bank Colony, Madhavapatnam Village, Kakinada Rural.

పై నెంబరు ఇపిలో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 22-07-2025వ తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. సదరు దినమున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ ప్లీడరు గారి ద్వారా కాని హాజరయ్యి ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.30-06-2025 సెల్: 9849170270

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P. No.6/2021 in O.S.No.191/2018

Between:
Kale Satya Veera Varalakshmi
...DHr/Plaintiff
and
Bolisetti Veera Venkata Narasimha Rao (died) and others ...JDrs/Defendants

To:
JDr2: Bolisetti Arunadevi, W/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada
JDr3: Bolisetti Nagarjuna, S/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada
JDr4: Bolisetti Sai Venkat, S/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada

పై నెంబరు అమలు గ్రంథములో సదరు 2 to 4 JDrs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**14-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 168/2024 in O.S. No. 112/2018

Between:
The Divisional Manager, Divisional Office, LIC of India, Morampudi Junction, Rajamahendravaram
...Petitinoer
AND
Gundu Suryaratnam and Others
...Respondnets

R-7: Pabolu Nookaraju Satyanarayana Murthy, S/o. PUnnayya, Hindu, aged 70 years, D.No. 12-2-38, G-2, NVR Colony, Golden Apartments, Danthuvari Street, Kakinada.
...7th Respondent

పై నెంబరు పిటిషన్‌లో 7వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **డి.వి.కృష్ణారావు**
02-7-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 142/2024

Between:
M/s. Shriram Finance Limited, (Foremerly known as Shriram City Union Finance Limited), Rajahmundry01 Branch, rep. by its authorized Signatory and a special power of attorney holder Asst. General Manager, D.Rammohan ***...Plaintiff***
AND
Mamidi Vijay Kumar and Others
...Defendants

D-1: Mamidi Vijay Kumar, S/o. Satyanarayana, Hindu, aged 48 years, Business, residing at Door No. 30-12-6/4, Besta Veedhi, Golla Maridamma Gudi, Rajahmundry.
D-2: Mamidi Naga Durga Padmaja, W/o. Vijay Kumar, House wife, Hindu, residing at Door No. 30-12-6/4, Besta Veedhi, Golla Maridamma Gudi, Rajahmundry.
...1, 2 Defendants

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 10-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.ఎస్.లక్ష్మినారాయణ
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
02-7-2025 సెల్:9848033710

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 63/2024
O.S. No. 488/2015

Between:
నక్కా వెంకటేశ్వర్లు ***-డిక్రీ హోల్డరు***
మరియు
మెతుషల సోలమన్‌జయరాజు, S/o. జ్యోతి రాజు, R/o. Nearest D.No. 29-28-07, క్రా విజయలక్ష్మి బిల్డింగు, గ్రౌండు ఫ్లోరు, యరకల వీధి, లక్ష్మీవారపుపేట, రాజమహేంద్రవరం
-జడ్జిమెంటు డెటారు

పై నెంబరు Execution గ్రంథములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంటు డెటారు తాలూకు ఈక్రింది ఉదహరించిన E.P. షెడ్యూలు దాఖలాస్తి శ్రీ కోర్టు వారు **దివి. 11-08-2025 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥ల** నుండి ఇస్తిహారు షరతులకు లోబడి వేలం వేయబడును. కావున పాటలో పాల్గొనదలచినవారు సదరు కోర్టుకు హాజరు అయి పాటలో పాడుకోవలసినదిగా తెలియపర్చడమైనది. పాటలో పాల్గొనుటకు వివరములు DHr అడ్వకేటు గార్ని కలిసి తెలుసుకోవలెను.

షెడ్యూలు ఆస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబు రిజిస్ట్రారు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషను ఏరియా, రాజమహేంద్రవరం 14వ వార్డు, బెస్తా వీధి, బుడంపర్తి వారి సందు, టి.ఎస్. నెం. 1720, డో.నెం. 30-13-10, ఇప్పటి డో.నెం. 30-13-10/ఎ, టైల్డు హౌస్, స్థలం డాక్యుమెంటు నందు 2వ అయిటము దక్షిణం వైపు ఖాళీ ఇంటి స్థలం 40.08 చ॥గ॥ స్థలమునకు హద్దులు, కొలతలు.

తూర్పు: వీధి - 13'-0", **దక్షిణం:** టేకి మంగరాజు గారి ఆస్తి - 30', **పడమర:** దంగేటి బ్రాహ్మడు మరియు ఇతరుల ఆస్తి - 13', **ఉత్తరం:** బి.వి.నాగుకుమార్ గారి ఆస్తి - 25'-6".

ఈ హద్దుల మధ్యస్తమైన చ॥గ॥ 40-08 లు స్థలం, యావత్తు యూజిమెంటు హక్కులతో సహా.

డిక్రీ హోల్డరు విలువ: రూ. 4,80,960=00
అమీనా విలువ: రూ. 10,00,000=00
మార్కెట్ విలువ: రూ. 13,22,640=00
JDr విలువ: ఇవ్వలేదు

దుండి ప్రభాకరరావు
DHr తరపు అడ్వకేటు
డో.నెం.2-278, Upstair
Near Panchayat Office
రాజమండ్రి Bommuru
ది.02-07-2025 Rajahmundry
Cell: 9014751151